
విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 13 జులై 2024 | పేజీలు : 4 వెల : రూ.2

# ఉచిత పథకాల లక్ష్యాలు
## నెరవేరుతున్నాయా..!



**– అసంబద్ధ ఉచిత పథకాల అమలుతో ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుంది**
**– ప్రభుత్వాలు సంక్షేమ, సమగ్రాభివృద్ధి పథకాలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి**

**డెస్క్ మన వార్త :** 01 జులై 2024న ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం రూ:2,000 కోట్లు కేటాయించి అర్హులైన 18 ఏండ్లు దాటిన మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ: 1,000/- చొప్పున 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన పథకం' కింద ప్రతి ఉచితంగా పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకుంది. ఇలాంటి మరెన్నో ఉచిత పథకాలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రకటించడం, నానాయాతనపడుతూ అమలు పరచడం జరుగుతోంది. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత పథకాలను బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేయడం సముచితంగానే ఉన్నదని ఆర్‌బిఐ కూడా పేర్కొనడం విశేషం. స్వల్పకాల ప్రయోజనాలను కలిపించే ఉచిత పథకాల అమలు ద్వారా సాంఘీక న్యాయం, సమానత్వం, మానవ అభివృద్ధి లాంటివి మెరుగుపడతాయని విశ్లేషించబడింది. ప్రజా పంపిణీ వ్యవస్థ, గ్రామీణ ఉపాధి హామీ, మధ్యాహ్న భోజనం, లాంటి పథకాలతో బలహీన వర్గాల ఆర్థిక ప్రగతి మెరుగుపడి శ్రమజీవుల శక్తిసామర్థ్యాలు పెరిగి మరింత శ్రమ దానం చేయడానికి దోహదపడుతున్నాయి. అల్పాదాయ పాఠశాల విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తువుల పంపిణీ, పుస్తకాల పంపిణీ, సైకిల్స్ వితరణ, ఆరోగ్య భీమా లాంటివి అక్షరాస్యత, రవాణా, ఆరోగ్యం, జీవన నాణ్యత, ఉన్నత విద్య నమోదు లాంటివి పెరగడానికి దోహదపడుతున్నట్లు తెలుస్తున్నది. ఈ ఉచిత పథకాల అమలుతో వస్తు/సేవా రంగాలకు ఊతం ఇవ్వడం, ఆర్థిక వెసులుబాటు పెరగడం, అసమానతలు తగ్గడం జరుగుతున్నది. రుణ మాఫీ, రైతు భరోసా లాంటి తెలంగాణ రాష్ట్ర ఉచిత పథకాల అమలుతో పేద కుటుంబాల రుణ భారం తగ్గడం, మరోసారి రుణాలకు అర్హత పొందడం, ఆదాయం పెరగడం లాంటి వాంఛనీయ మార్పులు జరుగుతాయి. ప్రభుత్వాల ఉచిత పథకాల కత్తికి రెండు వైపుల పదును ఉండడం చూస్తున్నాం. అసంబద్ధ ఉచిత పథకాల అమలుతో ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ కుంటుపడడం, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పలుచబడడం జరుగుతున్నది. ఇలాంటి ఉచిత పథకాలతో ద్రవ్యోల్బణం పెరగడంతో వ్యవసాయం, మౌళిక వసతులు, పరిశ్రమలు లాంటి ప్రధాన ప్రభుత్వ శాఖలకు నిధుల కేటాయింపు క్షీణించడం చూస్తున్నాం. ఉచిత నీటి పంపిణీ, ఉచిత విద్యుత్తు సరఫరా లాంటి సంక్షేమ పథకాల అమలుతో వాటిని దుర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు భంగం కలుగుతున్నది. ఉచిత నగదు బదిలీ పథకాలతో బలహీన వర్గాలు ఆల్కహాల్/మత్తు మందుల దురలవాటు బారిన పడడం, కల్తీ ఉత్పత్తులతో ఆరోగ్యాలు చెడిపోవడం, శ్రమ చేసే చేతులు బలహీన పడడం, జూదం పట్ల ఆకర్షితులు కావడం లాంటివి జరిగి లక్ష్యాలకు దూరంగా ప్రతికూల ఫలితాలను కూడా ఇవ్వడం చూస్తున్నాం. ఉచిత పథకాల అమలుతో సత్వర సామాజిక, ఆర్థిక సవాళ్ళు అధిగమించినా వాటి దీర్ఘకాల అమలుతో ప్రభుత్వాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని కూడా నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కాంగ్రెస్‌యుల పాలనను ప్రజలే మట్టుబెడుతారు



**– ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక సిబిల్ స్కోర్‌తో పోతుంది**
**– బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

హైదరాబాద్ **మన వార్త** : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు జీతాల్లేక అరిగోస పడుతున్నారు. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం సాధ్యపడటం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వ ఉద్యోగులే స్వయానా చెబుతున్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు వేస్తున్నామని వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చుడు కాదు సీఎం రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక సిబిల్ స్కోర్‌తో ఇబ్బందులు పడుతున్నారు. ఔట్ సోర్సింగ్/కాంట్రాక్టు ఉద్యోగులకైతే గత 8 నెలలుగా జీతాలు ఇవ్వలేదు. నిరుద్యోగుల ఆవేదనను లెక్క చేయడం లేదు. చేతగాని నిరంకుశ కాంగీయుల పాలనను ప్రజలే మట్టుబెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జూలైలో 10వ తేదీ గడిచినా ఇప్పటికీ వేతనాలు వేయలేదని సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని సొసైటీల్లో ముందుగానే వేతనాలను చెల్లిస్తున్నా, తమ సొసైటీలో మాత్రం ప్రతి నెలా ఇదే పరిస్థితి నెలకొన్నదని వాపోతున్నారు. సొసైటీ ఉన్నతాధికారుల అలసత్వం వల్లే ఇదంతా జరుగుతున్నదని మండిపడుతున్నారు. వేతనాలను ఒక నిర్ణీత తేదీ లేకుండా ప్రతి నెలా ఏదో ఒక తేదీన వేస్తున్నారని, ఫలితంగా సిబిల్ స్కోర్‌పై తీవ్ర ప్రభావం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టీసీ పేరుతో ఆన్‌లైన్ మోసాలు



- మోసపూరిత వెబ్‌సైట్లను నమ్మి మోసపోవద్దు
- ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణ ఆర్టీసీ ఇటీవల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. పలు విభాగాల్లో ఉన్న ఏకంగా 3035 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహా లక్ష్మీ పథకంలో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యోగులను తీసుకోనున్నట్లు ప్రకటించారు. అయితే ఇదే తమకు అనుగుణంగా మార్చుకుంటున్నారు కొందరు మోసగాళ్లు. ఆర్టీసీ పేరుతో ఉద్యోగాల పేరుతో ఆన్‌లైన్ మోసాలకు దెగబడుతున్నారు. తెలంగాణఆర్టీసీ ప్రకటించిన 3035 పోస్టుల భర్తీ ప్రక్రియను తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పూర్తి చేయనుంది. ఇందుకోసం కార్యచరణ రూపొందిస్తున్నారు అధికారులు. దీంతో చాలామంది ఉద్యోగార్థులు.. వివిధ పోస్టులకు అప్లై చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అయితే ఇదే సమయంలో అభ్యర్థులకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఆర్టీసీ జాబ్స్‌కు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో ఫేక్ లింకులు వైరల్ అవుతున్నాయని.. అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ లింకులు, మోసపూరిత వెబ్‌సైట్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగాల భర్తీ కోసం ప్రస్తుతానికి ఎలాంటి నోటిఫికేషన్.. రిలీజ్ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. భర్తీకి కసరత్తు మాత్రం ప్రారంభమైనట్లు చెప్పారు.

# అసమానతలు తగ్గిస్తేనే అభివృద్ధి




**డెస్క్ మన వార్త** : మన దేశంలో అసమానతలు మరింతగా పెరుగుతున్నాయి. తద్వారా విపరీత ఆదాయ అంతరం పేద, మధ్య తరగతి కొనుగోలు శక్తిని విపరీతంగా తగ్గిస్తుంది. ఉత్పత్తులకు తగినంత గిరాకీ ఉండదు. దీంతో ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక ప్రగతి మందగిస్తుంది. విపరీత అసమానతలకు లోనవుతున్న ప్రజలు అసంతృప్తి, ఆగ్రహాలతో రగలిపోతూ రాజకీయ - సామాజిక అస్థిరతలకు కారణమవుతారు. డాంబిక జనాకర్షణ నినాదాలతో నియంతృత్వ పోకడలున్న నేతలు ప్రభుత్వ పాలకులయ్యే ప్రమాదం పెరుగుతుంది. విపరీత సంపద కేంద్రీకరణ ప్రభుత్వంపై, కొద్ది మంది సంపన్నుల అనుచిత ప్రభావాన్ని నెరపటానికి కారణమవుతుంది. ప్రస్తుతం సంపద పునఃపంపిణీ రాజకీయ జనాకర్షణ నినాదమైంది. ప్రపంచ వ్యాప్త అసమానతలను, ఫ్రెంచఆర్థికవేత్త టామస్ పికెటీ, ఆయన సహచర బృందం విశ్లేషిస్తుంది. ఆ ప్రకారం భారత ఆదాయం, సంపదల్లో అసమానతలు, గతంలో లేని విధంగా విపరీతంగా పెరిగాయని గత మార్చి 18న నివేదిక విడుదల చేసింది. దాని కొనసాగింపుగా మే నెలలో మరో అదనపు నివేదికను ప్రచురించింది. ఇందులో కులానికీ సంపద, ఆదాయ అసమానతలకూ మధ్యనున్న సంబంధాన్ని వివరించారు. ఒక శాతం జనాభా చేతుల్లోనే 40శాతం సంపద పోగుపడిందని విశ్లేషించారు. 2022 -2023 నాటి ఫోర్బ్ మ్యాగజైన్ ప్రపంచ సంపన్నుల జాబితా ప్రకారం, భారత్ లో 90 శాతం మంది అగ్రకులాల సంపన్నులే ఉండటం గమనార్హం. సంపద, ఆదాయాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న గణాంకాలు చాలా లోపభూయిష్టమైనవి. వెల్లడైన ఆస్తుల కంటే దాచేసినవే ఎక్కువ. ప్రతి కుటుంబానికి చెందిన ఆస్తులు, ఆదాయ గణనకు సామాజిక -ఆర్థిక సర్వే చేపట్టాలని సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈస్థితిలో అదాయ సంపదకు తగిన విధంగా ఇప్పటికన్నా అధికంగా పన్నును విధించాలి. కనీస స్థాయిలో 10కోట్ల సంపద దాటిన వారిపై, రెండు శాతం సంపద పన్నునీ, 33శాతం వారసత్వ పన్నునీ విధిస్తే జీడీపీ విలువలో 2.7శాతం విలువకు సమానమైన అదనపు ఆదాయం లభిస్తుంది. 2023 -24లో మన జీడీపీ విలువ (ప్రస్తుత ధరల ప్రకారం) 295.36 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో 2.7 శాతమంటే ఎనిమిది లక్షల కోట్లకు కాస్త తక్కువగా ఆదాయం లభిస్తుంది. ఇది చాలకున్న నికర సంపద 100 కోట్లు దాటిన వారిపై 2-4శాతం పన్నులను విధిస్తే, జీడీపీ విలువలో 4.6 శాతం ఆదాయం లభిస్తుంది. 3 -5 శాతం విధిస్తే 6.1శాతం ఆదాయం లభిస్తుందనీ తేల్చారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్ : ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లికృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఎన్ని రోజులు జరుగుతాయనే విషయంపై స్పష్టత రాలేదు. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే ముఖ్యమైన రైతు భరోసా పథకంపైనా కీలకమైన చర్చ జరిగే అవకాశం ఉన్నది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత విధివిధానాలపై నిర్ణయానికి వస్తామని ఇది వరకే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే, జాబ్ క్యాలెండర్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం సమావేశాల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

## ఏఎస్పీ శేషాద్రి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం పార్టీ నాయకులు



**వేములవాడ, జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డివిజన్ సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు. ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం ఇచ్చి వేములవాడ కు నూతనంగా ఏఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ వేములవాడ డివిజన్ నాయకులు, పట్టణ కార్యదర్శి ముక్తి కాంతా అశోక్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జవాజి విమల, ఎగమటి ఎల్లారెడ్డి, గురజాల శ్రీధర్, మరియు సిపిఎం పార్టీ నాయకులు చిలుక బాబు, రామంచా అశోక్, ఎలిగేటి రాజశేఖర్, మరి సిఐటియు నాయకులు, గుర్రం అశోక్, మల్యాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు



**వేములవాడ, జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ మరియు ఎదురుగట్ల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్లు మండవ సమీపంలో ఈత మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వన మహోత్సవం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని ఈత మొక్కల యొక్క ప్రాముఖ్యత గురించి ఎక్సైజ్ శాఖ అధికారులు గౌడ కులస్తులకు వివరించారు ఇట్టి కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## గజ్వేల్లో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**గజ్వేల్ జులై 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ట్రాఫిక్ నిబంధన రోడ్డుపైన అడ్డదిడ్డంగా వాహనాలు, మరియు స్టాండ్లు పెట్టడం వలన ట్రాఫిక్ అంతరాయం జరగడంతో శుక్రవారం గజ్వేల్ సిఐ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ మురళి , పోలీస్ సిబ్బందితో కలిసి వ్యాపార సముదాయాలు ముందు అడ్డదిడ్డంగా పెట్టిన సామానులు తీసివేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారాలు రోడ్ల మీద వారి సామానులు పట్టడం వల్ల వాహన దారులకు ఇబ్బందిగా మారిందని అన్నారు వ్యాపారస్తులు రోడ్ల మీదికి వారి వస్తువులు ఉంచకూడదు అని సూచించారు

## సీఎం సహాయనిధి చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ నేతలు..



**వేములవాడ, జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మండలం బొల్లారం లో పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని జిల్లా డిసిసి కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బొల్లారం గ్రామానికి చెందిన చిత్తరి ఎల్లవ్వ కుమారుడు సాయి కృష్ణకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాలసాని దశరథం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలక ప్రభాకర్, సుద్దాల కైలాసం, బుర్ర నారాయణ, రాధాకృష్ణ, రొండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి దోస్తీ మీట్ -2024



**-కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభించిన అదనపు ఎస్పీ చంద్రయ్య**

**వేములవాడ, జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ , 2024 జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను సిరిసిల్ల పట్టణ పరిధిలోని కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య ప్రారంభించారు. ఈ పోటీలల్లో ఫైనల్ మ్యాచ్ లకు వీక్షించి బహుమతులను ప్రధానం చేసేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరవుతారని ఆయన కార్యాలయ సిబ్బంది ప్రకటన విడుదల చేశారు.

## హిరాయమా డిసీజ్ రోగిపై విజయవంతమైన సర్జరీ చేసిన టీ ఎక్స్ హాస్పిటల్




**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి,జులై 13, (మన వార్త)** హైదరాబాద్‌లో హిరాయామా డిసీజ్ తో బాధపడుతున్న రోగికి విజయవంతంగా సర్జరీ చేసిన టిఎక్స్ హాస్పిటల్. ఈ సందర్భంగా హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ మొదటిసారిగా ఈ అరుదైన న్యూరాలాజికల్ చికిత్స విదానాన్ని 1959 లో కనుకొనబడింది. చికిత్సలో ఈ మైలురాయి ఒక పెద్ద పురోగతిని సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోగులకు కొత్త ఆశను అందిస్తుంది. టీఎక్స్ హాస్పిటల్స్‌లో, న్యూరో సర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జాల నేతృత్వంలో అనస్తటిస్ట్ డా. సందీప్ కుమార్, మరియు నిర్వహణ బృందం డా. కీర్తికర్ రెడ్డి, డా. దీపక్ రాజు, మరియు మిస్టర్ రవీంద్ర రెడ్డి సహకారంతో సర్జరీ విజయవంతంగా నిర్వహించబడింది. సెర్వికల్ స్పైన్లో కాంప్రెషన్ తగ్గించడానికి ఆధునిక పద్ధతులను ఉపయోగించి ఈ సర్జరీ జరిగింది. "హిరాయామా డిసీజ్ చేతుల మరియు మణికట్టు కండరాల బలహీనతను కలిగించే పరిస్థితి, ఇది సాధారణంగా వయస్సుతో పురోగమిస్తుంది. ఇది ప్రధానంగా 20 ఏళ్ల వయసు ఉన్న పురుషులను ప్రభావితం చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ హిరామయ కేసులు తక్కువగా నివేదించబడ్డాయి. హిరాయామా డిసీజ్ ఆసియా దేశాల్లో ఎక్కువగా కనిపిస్తుంది" అన్నారు.

## గంభీరావుపేట సీహెచ్ సీ తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**గంభీరావుపేట,జులై 12(మన వార్త ప్రతినిది)** వైద్యులు అందుబాటులో ఉండి.. సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేటలోని సీ.హెచ్.సీని శుక్రవారం ఉదయం ఆకస్మికంగాహా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, లేబర్ రూం, ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, ప్రహరీ, జనరేటర్, డ్రైనేజీ పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? ఇంకా కావాల్సిన వసతుల పై ఆరాతీశారు. ఆయా పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పర్యటన లో డీ.సీ.హెచ్.ఎస్. మురళీధర్ రావు, డాక్టర్లు శ్రీనివాస్, సిందూజ, నర్సులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



**-డిఆర్డీఓ శ్రీధర్**

**సైదాపూర్ జులై 12 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తి సంఘాల మహిళల కోసం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేయబోతున్నదని అట్టి కార్యక్రమాలను స్వశక్తి సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఓ శ్రీధర్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని స్త్రీశక్తి సంతోషిమాత మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరమ్మ మహిళా శక్తి అవగాహన కార్యక్రమం గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు విఓఏలకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన డిఆర్డీఓ శ్రీధర్ మాట్లాడుతూ స్వశక్తి సంఘాల్లో ఉన్న మహిళలు ఎంటర్ ప్రైజెస్ కార్యక్రమాల్లో రాణించాలని, మిల్చ్ ఎనిమల్స్,పెరటి కోళ్ల పెంపకం,కుట్టు మిషన్ కేంద్రాలు,పెరటికోళ్ళ మధర్ కేంద్రం,మొబైల్ ఫిషింగ్,మిల్క్ పార్లర్,ఈవెంట్ మేనేజర్,క్యాంటిన్స్,పిఎంఈఎఫ్ తదిర కార్యక్రమాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని,అందుకు గాను బ్యాంకు రుణాలను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ యాదగిరి,ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి పశువైద్యులు విజేందర్ రావ్,మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్మ రజిత, సిసి లు దేవేందర్,రమేశ్,పర్శ రాములు,శ్రీనివాస్ రెడ్డి,జమున,రంజిత్,రాజేశ్వరి, సిఓ కిషోర్,ఎంఎస్ఏ గీతరాణి, ఎం ఎస్ ఒబి సునయన,విఓఏ లు,వి ఓ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా ఇంచార్జి ఎస్సి అభివృద్ధి అధికారిగా ఎం.విజయ లక్ష్మి నియామకం..



**వేములవాడ, జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి ఎస్సి అభివృద్ధి అధికారిగా ఎం.విజయ లక్ష్మీని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఉత్తర్వులు జారీ చేశారు. ఈడి ఎస్సీ కార్పొరేషన్ గా విధులు నిర్వహిస్తూ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ వినోద్ కుమార్ సొంత శాఖకు తిరిగి కేటాయించబడి జిల్లా నుండి రిలీవ్ అయ్యారని తెలుపుతూ జిల్లాలో ఎస్సీ శాఖ పరిపాలన సజావుగా జరిగేందుకు ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ - ఎస్.సి.డి.డి రాజన్న సిరిసిల్ల విధులు నిర్వహిస్తున్న ఎం విజయలక్ష్మిని తాత్కాలిక ప్రాతిపదికన జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు కేటాయిస్తున్నట్లు సందీప్ కుమార్ ఝ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం..



**జమ్మికుంట, జూలై 12( మన వార్త ప్రతినిధి):**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.
వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక, కమలాపూర్ జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ మండలాలోని పలు గ్రామాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులు తో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హరితహార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషకరమైనదని అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో మేలు జరిగిందని గత ప్రభుత్వం హరితహారం కోసం చాలా నిధులు కేటాయించిందని చెప్పారు.చెట్లను పెంచడం ద్వారా పల్లెల్లో పచ్చదనంతో ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, చెట్లు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడతాయని,చెట్ల ద్వారా వచ్చే గాలి స్వచ్ఛమైనది ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటాలన్నారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారికి సూచించారు.చల్లూరు గ్రామంలో హరితవనాన్ని ద్వారా 21 వేల మొక్కలను మామిడి జామ తో పాటు అనేక చెట్లను నాటడం జరిగిందని హరితహారం కార్యక్రమం లో గతంలో భాగంగా మోడల్ పార్క్ లాంటి పకృతివనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అవార్డు తీసుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## రైతుల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**శంకరపట్నం,జూలై 12 (మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
రైతుల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ను కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ మళ్లీ పునః ప్రారంభించడం రైతులకు శుభ పరిమాణం అన్నారు. సంఘాల అభివృద్ధి వల్ల రైతులకు సేవలు అందించడమే కాకుండా షాపింగ్ కాంప్లెక్స్ లు సిఎస్సి సెంటర్ల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు.వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సహకార సంఘాలు ఎంతో కృషి చేస్తున్నాయి అన్నారు. రెండు లక్షల రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలు రెండు రోజుల్లో విడుదల అవుతాయని పేర్కొన్నారు. అంతకుముందు రవీందర్ రావు మాట్లాడుతూ.. రైతులు పెట్రోలు డీజిల్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.సంఘాలు రైతులకు పేగు బంధం అని వివరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుర్రాల తిరుపతి రెడ్డి, మెట్పల్లి సింగిల్ విండో చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి,తాడికల్ సింగిల్ విండో చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,వ్యవసాయ శాఖ అధికారులు,పలు గ్రామాల రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణానికి పచ్చని తోరణం




**–మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం**

**కమలాపూర్ జులై 12(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో ప్రకృతి ఒడిలో పచ్చదనం చేసెమేలు అంత ఇంత కాదని అందుకోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ తో పాటు నియోజకవర్గం లోని జమ్మికుంట వీణవంక ఇల్లందకుంట కమలాపూర్ మండలాలోని పలు గ్రామాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ ప్రెవేశపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం చాలా సంతోషకరమైనదని అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం సంతరించుకుందని హరితహారం కోసం చాలా నిధులు కేటాయించిందని చెప్పారు.చెట్లను పెంచడం ద్వారా పల్లెల్లో పచ్చదనం సంతరించుకుంది సంవత్సరం మొక్కలు నాటుతుండడం వలన మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడతాయని చెట్ల ద్వారా వచ్చే గాలి స్వచ్ఛమైనది మరియు కాలుష్య నివారనానికి కూడ తొడ్పడుతుందని అన్నారు దీని కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు మరియు నాటిన ప్రతి మొక్కని సంరక్షించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భామన్ చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ లలో ప్రహారీ గోడ





**వటాన్ చెరువు జులై 12(మన వార్త ప్రతినిధి డి.రాము):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామం బామన్ చెరువు ఎఫ్ టి ఎల్,బఫర్ ప్రాంతంలో నిర్మించిన కాంపౌండ్ వాల్ ను ఇరిగేషన్ అధికారులు పరిశీలించి హద్దులు నిర్ణయించారు ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్లలో నిర్మాణం ఉందని నిర్ధారించుకున్నప్పటికీ కూల్చివేతకు జేసీబీ దొరకలేదన్న కుంటి సాకుతో హద్దులు మాత్రమే నిర్ణయించి ఎటువంటి చర్యలు చేపట్టకుండా చేతులు దులుపుకున్నారు. వందల లారీలతో మట్టిని నింపి ఎఫ్ టి ఎల్ ప్రాంతాన్ని ప్లాటుగా మార్చి నిబంధనలకు విరుద్ధంగా స్థిర నిర్మాణాలను చేపట్టాలన్న ప్రయత్నం జరుగుతుందని దానికి ఇరిగేషన్ అధికారులు భారీ ఎత్తున ముడుపులను పుచ్చుకొని వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని స్థానికుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి,ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మున్నూరు కాపు బోనాల మహోత్సవంలో పాల్గొన్న చల్మెడ లక్ష్మీనరసింహారావు



**వేములవాడ, జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని పడమటి మున్నూరు కాపు సంఘం బోనాలు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో జరుగగా ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై బోనాల మహోత్సవంలో పాల్గొన్నారు. తన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వేములవాడ పట్టణ కౌన్సిలర్లు నరాల శేఖర్, సీనియర్ నాయకులు నీలం శేఖర్, మాదాడి గజానంద రావు, వాసాల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 13 ( మనవార్త ప్రతినిధి సిహెచ్ వెంకటేశ్వర్లు )**
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి ఎర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన కనీస వేతనాల నూతన చైర్మన్ జనక్ ప్రసాద్ తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న కనీస వేతనాలను నిర్ణయించి అమలుకు చర్యలు తీసుకొని అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కనీస వేతనాలు జీవోలను తక్షణమే రివైజ్ చేయాలని తద్వారా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ప్రస్తుత ప్రభుత్వంలో కనీస వేతనాలు పెంచి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి ఎర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు

## అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత



**సిద్దిపేట జిల్లా దుబ్బాక జూలై 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా ఆటోలో అక్రమంగా దాచిపెట్టిన ప్రభుత్వ రేషన్ బియ్యం 45 క్వింటాళ్ల పిడిఎస్ రైస్) పట్టుకున్న సిద్దిపేట టాస్కోఫోర్స్ %డ% దుబ్బాక పోలీసులు వివరాలు తెలియపరుస్తూ ,దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో మోతె శ్రీనివాస్, నూనె ప్రశాంత్, చింతల రవి, వీబుది సలీమ్, వీబుది సాయి ఐదుగురు కలసి ఆటో నెంబరు23ఖ-5890,ాూ15-7413,ాూ23శ%-4002 గల ఆటోలలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం అమ్మడానికి తీసుకొని వెళుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది దుబ్బాక పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**వేములవాడ, జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ శుక్రవారం రోజున తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై,మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్ధాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని,అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని సూచించారు. రోడ్ ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్థల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ అంజయ్య సిబ్బంది అన్నారు.

## సేఫ్టీ మెనేజ్ మెంట్ ప్లాన్ పై గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నేతలకు ఒక్కరోజు అవగాహన సదస్సు




**మంచిర్యాల్ జూలై 12 (మన వార్త ప్రతినిధి)**
ఈరోజు మందమర్రి ఏరియా జి.ఎం ఎ.మనోహర్ అధ్యక్షతన సింగరేణి వ్యాప్తంగా సేఫ్టీ మేనేజ్ మెంట్ ప్లాన్ ఆవశ్యకత, అమలు పరచటం, కార్మిక సంఘాల పాత్ర అనే అంశంపై కార్పొరేట్ అంతర్గత భద్రతా విభాగం ఆధ్వర్యంలో సింగరేణి మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో శుక్రవారం సింగరేణి బెల్లంపల్లి రీజియన్, (మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి) ఏరియా ల జి.ఎం లకు, ఏరియా సేఫ్టీ అధికారులకు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులకు, బెల్లంపల్లి రీజియన్ లోని అన్ని గనుల, డిపార్ట్ మెంట్ల ఫిట్ సెక్రటరీలకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు, ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ప్రమాదాలలో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు ముందుగా మౌనం పాటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులు హైదరాబాద్ రీజియన్ 2 మైనింగ్ డి.ఎం.ఎస్ ఎన్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పని ప్రదేశాలలో సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్ ల ను అనుసరించి, గనుల, డిపార్ట్ మెంట్ల వారీగా భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలని,బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లో మన సేఫ్టీ మన బాధ్యత అని మనతోపాటు మనతోటి కార్మికులకు కూడా రక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఇక్కడ సేఫ్టీ మెనేజ్ మెంట్ ప్లాన్ ఆవశ్యకత, దాన్ని అమలు పరచటంలో ట్రేడ్ యూనియన్ యొక్క పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.ఎం సేఫ్టీ కార్పొరేట్ కె.గురవయ్య, జి.ఎం శ్రీరాంపూర్ సంజీవ్ రెడ్డి, జి.ఎం బెల్లంపల్లి రవి ప్రసాద్, %ూ×ుఖజ% మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ,బెల్లంపల్లి %ూ×ుఖజ% వైస్ ప్రెసిడెంట్ బి.మొగిలి, %ూ×ుఖజ% శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రెటరి %ాఖ%.బాజిసైదా, మందమర్రి ఏరియా సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేశ్, శ్రీరాంపూర్ ఏరియా సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ ఎం.వి.ఎన్ చంద్రశేఖర్, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ బెల్లంపల్లి మదుసుదన్, బెల్లంపల్లి రీజియన్ జిఎం సేఫ్టీ రఘుకుమార్, ఆర్జీ2 రీజియన్ సేఫ్టీ జి.ఎం కే.హెచ్.ఎన్.గుప్త, మందమర్రి ఏరియా సేఫ్టీ అదికారి రవీందర్, ఎస్.ఓ.టూ.జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, అన్ని ఏరియాల సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, అన్ని గనుల, డిపార్ట్ మెంట్ల ఫిట్ సెక్రటరీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ డిపార్ట్ మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



**శంకరపట్నం,జూలై 12 (మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
శంకరపట్నం మండలంలోని తాడికల్ మరియు కన్నాపూర్ సబ్ష్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ రావుల సంపత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తాడికల్ సబ్ స్టేషన్ విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియ బడుతుందని తెలిపారు. కేశవపట్నం,తాడికల్, వంకాయగూడెం, ఇప్పలపల్లి,అంబాలపూర్,మక్త, కరీంపేట, చింతగుట్ట, పాపయ్యపల్లి,గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. అలాగే కన్నాపూర్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కన్నాపూర్,ముత్తారం, ధర్మారం,ఆర్కండ్ల,గద్దపాక ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు స్టేషనరీ కిట్ ను అందజేత



**గజ్వేల్ జూలై 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఆరేపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం ఆధ్వర్యంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు స్టేషనరీ కిట్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో డిస్టిక్ అడిషన సెక్రెటరీ శ్రీ బి.సత్తయ్య మరియు జోన్ చైర్పర్సన్ పి. శ్రీనివాస్ గౌడ్ లైన్స్ క్లబ్ గజ్వేల్ విస్డం ప్రెసిడెంట్ శ్రీ జే సుధాకర్ సెక్రెటరీ శ్రీ బి కిషోర్, ట్రెజరర్ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సురేష్ ఉపాధ్యాయులు టి లింగం ,మల్లేశం గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ సెక్రెటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్




**సిద్దిపేట జిల్లా రాయపోల్ జూలై 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ప్రతి మనిషి తన జీవితంలో ఉజ్వల భవిష్యత్తు చదువుతూనే లభిస్తుందని విద్య ద్వారానే సమాజంలో ఉన్నత విలువ గుర్తింపు లభిస్తాయని, ప్రతి ఒక్కరు చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనుభ్యసించి ట్రిబుల్ ఐటీకి ఎంపికైన దీక్షిత, పవన్ కుమార్ లను ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా పేద విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారని అలాంటి విద్యార్థులకు సరైన ప్రోత్సాహం లభిస్తే మట్టిలో మాణిక్యాలు తయారవుతారన్నారు. ఇటీవల ప్రకటించిన ఐఐటీ ఫలితాలలో బేగంపేట విద్యార్థులు ఏర్పుల దీక్షిత, ఒగ్గు పవన్ కుమార్ ఇద్దరు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఇద్దరు విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని వచ్చే సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావాలన్నారు. విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు 10 జిపిఏ లక్ష్యంగా ఇప్పటి నుంచే చదవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.అందరూ ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. సంపద హోదా ఇవ్వలేని గౌరవం, విలువ చదువు ద్వారా మాత్రమే లభిస్తాయన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..



**జమ్మికుంట, జూలై 12( మన వార్త ప్రతినిధి ):**
రెండవ శనివారం సందర్భంగా ఆ బాధ్యత మాచినపల్లి సబ్ స్టేషన్ లలో చేపట్టే మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జమ్మికుంట పట్టణం తోపాటు మాచనపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టుఏ ఈ సురేశ్వర చారి ఒక ప్రకటన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ప్రజలు ఈ అంతరయానికి సహకరించాలని కోరారు.

## అభిమానం చాటుకున్న ఓ నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ జులై 12 ( మన వార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన వికలాంగుడు ఓదెల నరేష్ ఈరోజు తాళ్ల సంపత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి హనుమకొండ లోని లహరి అపార్ట్మెంట్లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇలా ప్రతి పుట్టినరోజులు పెళ్లి రోజులు నేను తప్పకుండా హాజరై ఎంత పని ఉన్నా ఎన్ని బాధలు ఉన్నా తప్పకుండా వారి నివాసంకి వచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తాను. ఈరోజు కూడా పుట్టినరోజు సందర్భంగా నేను రాసిన కవిత్వం మరియు వేములవాడ రాజన్న ప్రసాదం సంపత్ కుమార్కు ప్రేమాభిమానంతో ఇవ్వడం జరిగింది.ఆ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్ వారి వెంట గట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి..



**-సిఐ రవి...**


**జమ్మికుంట, జూలై 12( మన వార్త ప్రతినిధి):** సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ప్రజలకు సూచించారు. జమ్మికుంట పట్టణలోని ఆబాది జమ్మికుంటలో ప్రజలు సైబర్ నేరాలపై అవగాహనకల్పించారు.వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు మార్గంలో వెళ్లకుండా యువతకు పలు సూచనలు ఇచ్చినారు. మైనర్ డ్రైవింగ్,సీసీ కెమెరాలు, డ్రగ్స్ మీద తగు సూచనలు చేసినారు.అదేవిదంగా నూతన చట్టాలను గురించి వివరించారు.

## కంగువ కూడా రెండు భాగాలేనా..?



సూర్య హీరోగా కోలీవుడ్ డైరెక్టర్ శివ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కంగువ. ఈ సినిమా ను యువి క్రియేషన్స్, స్టూడియో గ్రీన్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి.సినిమాను దాదాపు 200 కోట్ల పైన బడ్జెట్ తో తెరకెక్కించారని తెలుస్తుంది. ఈ ఇయర్ దీపావళి సందర్భంగా రిలీజ్ కాబోతున్న ఈ సినిమా లో సూర్య డిఫరెంట్ గెటప్స్ లో కనిపించనున్నారు. సూర్య కంగువ పీరియాడికల్ కథ తో వస్తుంది. సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా కంగువ తప్పకుండా ఆ అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని అంటున్నారు.ఐతే ప్రస్తుతం కొద్దిగా బడ్జెట్ ఎక్కువ అయిన ప్రతి సినిమాను రెండు భాగాలుగా రిలీజ్ చేయడం కామన్ గా మారింది. అందులో భాగంగానే కంగువ సినిమా ను కూడా రెండు భాగాలుగా రిలీజ్ చేస్తారని అంటున్నారు. దాదాపు కంగువ కూడా రెండు పార్టులుగా రిలీజ్ పక్కా అని తెలుస్తుంది. ఐతే ఈ విషయాన్ని చిత్ర యూనిట్ బయటకు చెప్పట్లేదు. సూర్య కంగువ పార్ట్ 1 క్లైమాక్స్ లో పార్ట్ 2 ఉంటుందని క్లూ ఇస్తారట. కచ్చితంగా సూర్య అన్ని సినిమాలు ఒక లెక్క ఈ సినిమా మరో లెక్క అనిపించేలా చేస్తుందని అంటున్నారు. సూర్య మార్క్ మూవీగా కంగువ నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెచ్చుకుంటుందని తెలుస్తుంది. మరి సూర్య కంగువ అంచనాలకు తగినట్టు గానే ఉంటుందా లేదా అన్నది చూడాలి. సూర్య కంగువ సినిమా లో దిశా పటాని హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో భారీగా రిలీజ్ ప్లాన్ చేశారు. సూర్య సినిమాను తెలుగులో కూడా భారీ రేంజ్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. తెలుగు లో సూర్యకు క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారని తెలిసిందే. అందుకే సూర్య కంగువకు ఇక్కడ కూడా సూపర్ హైప్ వచ్చింది.

## హైదరాబాదులో పలువురి ప్రశంసలు పొందిన డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి




**గజ్వేల్ జులై 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామినీ హైదరాబాదులో పలువురు ప్రశంసించారు . ఇటీవల జరిగిన ఐ వి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఇన్చార్జిగా ఉన్న డాక్టర్ వంగపల్లి ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా నివాసంలో వారిని కలిసిన సందర్భంగా డాక్టర్ వంగపల్లి ని శాలువాతో సత్కరించారు. హైదరాబాద్ రాంనగర్ గుండు ప్రాంతంలో నీ గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు నక్క కృష్ణ గౌడ్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నక్క కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గౌడ కుల ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని గత మూడు దశాబ్దాల క్రితం తన సొంత భూమిలో నిర్మించి అమ్మవారికి నిత్య దీపారాదన చేస్తున్నటువంటి మహోన్నతమైన ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మా కార్యాలయం సందర్శించడం అమ్మవారి కృపా కటాక్షాలు మాపై ఉన్నట్టుగా భావిస్తున్నామని ఈ సందర్భంగా మా గౌడ సంఘ జాతీయ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ వంగపల్లి ని సత్కరించుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ భక్త బృందం సభ్యులు ఐవిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఏ ఎస్పీని సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం సెక్రటరీ మరియు వాసవి అభ్యుదయ సంఘం మహిళలు




**వేములవాడ జూలై 12 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** వేములవాడ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శేషాద్రిని రెడ్డిని జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం సెక్రటరీ మరియు వాసవి అభ్యుదయ సంఘం మహిళలు సన్మానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల సౌజన్య మరియు వాసవి అభ్యుదయ సంఘం మహిళా సభ్యులు స్వప్న, శ్రీదేవి,విద్యా, రజిత,అంజలి, లత, సంధ్య పాల్గొన్నారు.

## కార్పొరేటర్ చొరవ తో ఐదవ డివిజన్ వేగంగా అభివృద్ధి



**– 32 లక్షల సిసి రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులు...**

**– పనులను పరిశీలించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 13, (మన వార్త)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్లో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఐఏసిటి కాలనీ రోడ్ నెంబర్ 01 నుండి బుద్ధ నగర్ 40 ఫీట్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేయంగా జరుగుతున్నాయి. సుమారు 32 లక్షల నిధులతో ప్రారంభమైన సిసి రోడ్డు,నూతన డ్రైనేజ్, పైప్ లైన్ పనులను కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి స్వయంగా పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని సదరు కాంట్రాక్టులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డీ మాట్లాడుతూ ఎన్ఐఎన్ కాలనీ, భీమ్ రెడ్డి నగర్ కాలనీ, ఐఏసిటి కాలనీలల ప్రజల సౌకర్యార్థం చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఐదవ డివిజన్లో 99 శాతం రోడ్డు పనులు పూర్తి చేసి డివిజన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని, ప్రజలకు సరిపడ త్రాగునీరు అందిస్తూ మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బు సత్యనారాయణ,రమేష్ రెడ్డి,ఎన్ వెంకటేశం,రవిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో పారిశుద్ధ్యం పై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**– ఎంపీడీఓ గుండె బాబు ..**

**కమలాపూర్,జులై 12( మన వార్త ప్రతినిధి )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని భీంపల్లి గ్రామం లో ప్రజలకు వైరల్ జ్వరాలు వస్తున్న విషయం తెలుసుకొని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మరియు మెడకల్ ఆఫీసర్ పద్మశ్రీ కలిసి గ్రామంలోని తొమ్మిదో వార్డులో ప్రతి ఇల్లు తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ భీంపల్లి గ్రామ మెడికల్ ఆఫీసర్ రేణుక మరియు ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్లు ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా వార్డులోని ప్రతి కుటుంబాన్ని పరిశీలించి వారికి సరైన వైద్య సహాయం అందించవలసిందిగా ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా గ్రామపంచాయతీ సిబ్బందితో గ్రామంలో పారిశుద్ధ్యము సక్రమంగా నిర్వహించాలని ఎప్పటికప్పుడు రోడ్లు ,డ్రైనేజీలు, శుభ్రం చేయాలని గ్రామంలోని ప్రతి వాడలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. మండల వైద్యాధికారులు కూడా ప్రతి గ్రామంలో డెంగ్యూ ,మలేరియా ,లాంటి వ్యాధులు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పిహెచ్సి వైద్యాధికారి పద్మశ్రీ, భీంపల్లి వైద్యాధికారి రేణుక, పంచాయతీ కార్యదర్శి సృజన, మాజీ సర్పంచ్ పద్మా కుమారస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలు ,మరియు ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## ఆ రోజు కోసం వేచిచూస్తున్నా!



''మంచి కథా బలం ఉన్న చిత్రంతో థియేటర్లో అడుగుపెట్టే రోజు కోసం వేచిచూస్తున్నాను'' అంటున్నారు ప్రముఖ హిందీ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ అభిమానులను అలరించే ఆయన.. ఇటీవలే 'రౌతు కా రాజ్'తో ప్రేక్షకులను పలకరించారు. ఈ మిస్టరీ థ్రిల్లర్ జీ5 ఓటీటీ వేదికగా విడుదలై మంచి ప్రశంసలు అందుకుంటోంది. ''రౌతు కా రాజ్' చిత్ర దర్శకుడు ఈ కథతో నన్ను సంప్రదించినప్పుడే ఇందులో నేను పోషించే పాత్రను విభిన్నంగా చూపించబోతున్నారని అర్థమైంది. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్తదనం నిండిన కథలకు, ప్రయోగాలు చేసే పాత్రలకే ఫిదా అవుతున్నారు. అందుకే వెంటనే ఈ ప్రాజెక్టును అంగీకరించాను. ఇందులో ఇన్స్పెక్టర్ దీపక్ సింగ్ పాత్రలో బాధ్యత గల పోలీసు అధికారిగా కనిపిస్తూనే హాస్యాన్ని పంచే అవకాశం వచ్చింది''.''నేను చిత్రపరిశ్రమకు వచ్చి దాదాపు 25ఏళ్లు పూర్తయ్యాయి. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఈ స్థాయి వరకు వచ్చాను.ఇప్పటి వరకు ఎంతో మంది అగ్రతారలతో కలిసి నటించే అవకాశం వచ్చింది. కానీ.. అమితాబ్ బచ్చన్తో నటించిన 'తీన్', దివంగత నటి శ్రీదేవితో కలిసి తెరను పంచుకున్న 'మామ్' చిత్రాలు నా కెరీర్లో చాలా ప్రత్యేకమైనవి. 'మామ్' సినిమా విడుదలై ఇటీవలే ఏడేళ్లు పూర్తయ్యాయి.శ్రీదేవితో కలిసి పనిచేసిన రోజుల్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. సెట్లో ఎన్నో కొత్త విషయాల్ని, సలహాలను అందించారామె. ఇప్పటికీ ఆమెతో కలిసి నటించడం గౌరవంగా భావిస్తున్నాను''. ''ప్రస్తుత ప్రపంచంలో ఓటీటీల హవానే కొనసాగుతోంది. నాకు వచ్చే ప్రాజెక్టులు కూడా ఓటీటీ వేదికగా విడుదలయ్యే కంటెంట్తోనే రూపొందుతున్నాయి. కానీ.. నా సినిమాలు ఓటీటీకే పరిమితం అవుతాయని చెప్పట్లేదు.